తెలుగువారికి జియో సైన్స్ అవార్డులు - ఆర్టెమిస్ ఒప్పందాలు

విపత్తు ఘటనల ప్రసారంపై కేంద్రం స్టాంప్ తప్పనిసరి

- ప్రకృతి విపత్తులు, భారీ ప్రమాదాల దృశ్యాలను ప్రసారం చేసేటపుడు వాటిపై తేదీ, సమయానికి సంబంధించి స్టాంపు ప్రసారమయ్యేలా చూడాలని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు టీవీ న్యూస్ చానళ్లను ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ఒక సూచన జారీ చేసింది.
- ప్రకృతి విపత్తులు, భారీ ప్రమాదాలు సంభవించినపుడు టీవీ చానళ్లు రోజుల తరబడి నిరంతర కవరేజీ ఇస్తుంటాయని, తొలిరోజు దృశ్యాలను పుటేజ్‌లో చూపిస్తూనే ఉండటం వల్ల వీక్షకులకు అనవసర గందరగోళం, భయాందోళనలు కలిగే అవకాశం ఉందని తెలిపింది.
- ఈ సూచన పాటించడం వల్ల వాస్తవంగా ఏ రోజు దృశ్యాలను ప్రసారం చేస్తున్నారో వీక్షకులకు స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపింది.
- కేరళ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల కొండచరియలు విరిగిపడి అనేకమంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలను టీవీ చానళ్లు విస్తృతంగా ప్రసారం చేసిన నేపథ్యంలో కేంద్రం నుంచి తాజా సూచన వెలువడింది.

నేషనల్ జియో సైన్స్ 2023 అవార్డులు

- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా నలుగురు తెలుగువారు 'నేషనల్ జియో సైన్స్ 2023' అవార్డులు అందుకున్నారు.

అవార్డు గ్రహీతలు:

1. నరసింహ మంగదొడ్డి (హైదరాబాద్ ఐఐటీ కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్)
2. హైదరాబాద్ సీఎస్ఐఆర్ చీఫ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ బంటు ప్రశాంతకుమార్ పాత్రో,
3. మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ శ్రీమత్ తిరుమల గుదిమెళ్ల రఘు కాంత్
4. జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎం. ఎన్. ప్రవీణ్

- నరసింహ మంగదొడ్డి మినరల్ బెనిఫిషియేషన్, సస్టెయిన్డ్ మినరల్ డెవలప్‌మెంట్ విభాగంలో చేసిన కృషికి., జియోఫిజిక్స్, అప్లైడ్ జియోఫిజిక్స్ విభాగంలో బంటు ప్రశాంత్ కుమార్ పాత్రో., భూకంపాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలు, సునామీల్లాంటి ప్రకృతి వైపరీత్యాలపై అధ్యయనం చేయడంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీమత్ తిరుమల గుదిమెళ్ల రఘుకాంత్‌కు రాష్ట్రపతి వ్యక్తిగత అవార్డులు అందజేసి సత్కరించారు.

- ఖనిజాన్వేషణ, శిలాజ ఇంధనం కనుక్కోవడంలో చూపిన ప్రతిభకు జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన నలుగురు సభ్యుల బృందానికి ప్రకటించిన అవార్డును హైదరాబాద్‌లో సేవలందిస్తున్న ఆ సంస్థ డైరెక్టర్ ఎం.ఎన్. ప్రవీణ్ అందుకున్నారు.

అవార్డు గురించి

- నేషనల్ జియోసైన్స్ అవార్డు అనేది జియోసైన్స్ రంగంలో అత్యంత పురాతన, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన జాతీయ అవార్డుల్లో ఒకటి. దీన్ని గనుల మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం ద్వారా 1966లో ఏర్పాటు చేశారు.
- 2009 సంవత్సరానికి ముందు ఈ అవార్డులను నేషనల్ మినరల్ అవార్డ్స్ అని పిలిచేవారు.
- ఖనిజాల ఆవిష్కరణ, అన్వేషణ, మైనింగ్ టెక్నాలజీ మినరల్ బెనిఫిషియేషన్, ఫండమెంటల్/అప్లైడ్ జియోసైన్స్ వంటి రంగాల్లో అసాధారణ విజయాలు, అత్యుత్తమ సహకారాలు అందించిన వ్యక్తులకు, బృందాలకు ఈ అవార్డుని ప్రదానం చేస్తారు.
- ఏదైనా భౌగోళిక శాస్త్ర రంగంలో గణనీయమైన కృషి చేసిన భారత పౌరులు ఎవరైనా ఈ అవార్డుకు అర్హులు.
- గనుల మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం మూడు విభాగాల్లో నేషనల్ జియోసైన్స్ అవార్డులను అందజేస్తుంది:

1. జీవితకాల సాఫల్యానికి నేషనల్ జియోసైన్స్ అవార్డు
2. నేషనల్ జియోసైన్స్ అవార్డు
3. నేషనల్ యంగ్ జియోసైంటిస్ట్ అవార్డు

జాతీయ అంతరిక్ష దినోత్సవం

- 2023, జూలై 14న ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగం విజయానికి గుర్తుగా ఏటా ఆగస్టు 23న భారతదేశం నేషనల్ స్పేస్ డే (జాతీయ అంతరిక్ష దినోత్సవం)గా నిర్వహించాలని కేంద్రప్రభుత్వం ప్రకటించింది.
- ఇందులో భాగంగా అన్ని పాఠశాలలు, డైట్ కాలేజీల్లో విద్యార్థులతో పాటు యువకుల్లో అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి పెంచేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- **2024 థీమ్:** చంద్రుణ్ణి స్పృశించడం మానవ జీవితాలకు అమృత స్పర్శ : భారతదేశ అంతరిక్ష విజయ గాథ (toucing lives while touching the moon)'

అంతర్జాతీయ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో భారత్ వాటా

- ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో భారత్ వాటా కేవలం రెండు శాతం (800 కోట్ల డాలర్లు). 2033 నాటికి ఇది ఎనిమిది శాతానికి (4400 కోట్ల డాలర్లకు) పెరగనుంది.
- 2035 నాటికి ప్రపంచ జీడీపీకి అంతరిక్ష పరిశ్రమ ద్వారా 1.8 లక్షల కోట్ల డాలర్ల అదనపు వాటా సమకూరుతుందని ప్రపంచ ఆర్థిక వేదిక అంచనా.
- 2032 నాటికి ఉపగ్రహ మార్కెట్ పరిమాణం 4,730 కోట్ల డాలర్లకు చేరనున్నందువల్ల ఈ రంగంలోని అవకాశాలను భారత్ అందిపుచ్చుకోవాలనుకుంది.
- 2035 నాటికి అంతరిక్ష కేంద్ర నిర్మాణం, 2040కి చంద్రుడిపై భారతీయ వ్యోమగామిని దింపే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిశ్చయించింది.
- విద్యార్థులకు ప్రత్యేక విద్యా కార్యక్రమాలు, కోర్సులను ప్రవేశపెట్టి రేపటి అంతరిక్ష యుగానికి సిద్ధం చేసేందుకు బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) అంతరిక్ష విజ్ఞానంలో ఆరు నెలల అడ్వాన్స్‌డ్ సర్టిఫికేషన్ ప్రోగ్రాంను ప్రవేశపెట్టింది. కనీసం 50శాతం మార్కులతో ఉత్తీర్ణులైన ఇంజినీరింగ్, సైన్స్ పట్టభద్రులకు ఏడాది పని అనుభవం ఉంటే, ఈ కోర్సుకు దరఖాస్తు పెట్టుకోవచ్చు.
- భారత్ ఇంతవరకు విదేశీ ఉపగ్రహాల ప్రయోగం ద్వారా 17.40 కోట్ల డాలర్లు ఆర్జించింది.
- హిందూ మహాసముద్రంలో, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ కార్యకలాపాలు పెరుగుతున్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యర్థుల కదలికలపై నిత్యం గమనించడానికి ప్రత్యేక ఉపగ్రహ నిఘా వ్యవస్థ తోడ్పడుతుంది.
- అమెరికాకు జీపీఎస్, రష్యాకు గ్లోనాస్, ఐరోపాకు గెలీలియో, చైనాకు బైడు నిఘా ఉపగ్రహాలున్నాయి. వాటికి దీటుగా భారత్ నావిక్ వ్యవస్థను అమర్చుకొంది.

ఆర్టెమిస్ ఒప్పందాలు

- అమెరికాతో భారత్ కుదుర్చుకున్న ఆర్టెమిస్ ఒప్పందాలు ఈ దిశగా పడిన సరైన అడుగులు. అంతరిక్షాన్ని పౌరుల ప్రయోజనం కోసం శాంతియుతంగా ఉపయోగించుకోవాలని ఆర్టెమిస్ ఒప్పందాలు ఉద్దేశిస్తున్నాయి.

- 2025 నాటికి చంద్రుడిపైకి మళ్లీ వ్యోమగాములను పంపాలని, 2029 నాటికి చంద్రుడి దగ్గర అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని కూడా ఈ ఒప్పందాల లక్ష్యం.

ఇస్రో విజయాల్లో షార్ పాత్ర

- 1969లో శ్రీహరికోటను రాకెట్ కేంద్రంగా ప్రకటించారు.
- 1971లో రోహిణి -125 సౌండింగ్ రాకెట్ ప్రయోగాత్మక కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.
- 1969-79 మధ్యకాలంలో ప్రయోగాలు చేసేందుకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు.
- తొలిసారి 1979, ఆగస్టు 10న ఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగం.
- 1987లో ఎస్ఎల్‌వీ, చిన్న ఉపగ్రహాల ప్రయోగం.
- 1993, సెప్టెంబరు 20న పీఎస్ఎల్‌వీ ప్రయోగాలకు శ్రీకారం చుట్టింది ఇక్కడి నుంచే.
- చంద్రయాన్-1 కూడా పీఎస్ఎల్‌వీ వాహక నౌక ద్వారానే ప్రయోగించారు.
- అధిక బరువున్న ఉపగ్రహాలను పంపేందుకు 2001లో జీఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగాలకు శ్రీకారం.

2014లో జీఎస్ఎల్వీ-మార్క్ 3 ప్రయోగం

- ప్రయోగ ఖర్చును తగ్గించేందుకు 2022, ఆగస్టు 7న ఎస్ఎస్ఎల్వీ ప్రయోగాలకు శ్రీకారం చుట్టి వాణిజ్యపరంగా దూసుకెళ్లింది.
- ఇస్రో ఇప్పటికి ఆరు రకాల వాహక నౌకలు రూపొందించి 97 ప్రయోగాలు చేపట్టింది.

ప్రపంచ జానపద దినోత్సవం: 22 ఆగస్టు

- ఫోక్ అనే పదాన్ని 1846, ఆగస్టు 22న తొలిసారి ఉపయోగించిన విలియం జాన్ థామ్స్ అనే భాషా శాస్త్రవేత్త స్ఫూర్తితో 'వరల్డ్ ఫోక్ లోర్ డే (ప్రపంచ జానపద దినోత్సవం)' ను ఆగస్టు 22న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొంటున్నారు.
- 18వ శతాబ్దంలోనే తెలుగునాట మద్రాస్ సర్వేయర్ జనరల్‌గా నియమితులైన కల్నల్ కాలిన్ మెకంజీ.. కావలి వెంకట బొర్రయ సహకారంతో గ్రామ వివరాల సేకరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో జానపదుల జీవన విధానంపై అనేక అంశాలను వెలుగులోకి తీసుకొచ్చారు.
- 19వ శతాబ్దంలో తెలుగువారి విశిష్ట సాహిత్యాన్ని, కళారూపాలను వెలుగులోకి తెచ్చిన వ్యక్తి సీపీ బ్రౌన్.
- జానపద కథలు, సామెతలు, పొడుపుకథలు, పాటలు మొదలైన వాటిలో వ్యక్తీకరించిన ప్రజల లిఖిత సాహిత్యం, ఒక నిర్దిష్ట ప్రదేశం, సమూహం, కార్యాచరణ మొదలైన వాటికి సంబంధించి కథలు, ఇతిహాసాలు తెలిపేదే జానపదమని నిర్వచించారు.
- ఒక సమూహంగా జీవించే వారి జీవన విధానం జానపదం (ఫోక్).

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

సెంట్రల్ సిల్క్ బోర్డ్‌లో...

బెంగళూరులోని సెంట్రల్ సిల్క్ బోర్డ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 28
- **పోస్టులు:** సైంటిస్ట్ బీ (పోస్ట్ కొకూన్)
- **అర్హతలు,** ఎంపిక, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **వెబ్‌సైట్:** www.csb.gov.in

ఈఎస్ఐసీలో....

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 22
- **పోస్టులు:** యంగ్ ప్రొఫెషనల్, కన్సల్టెంట్, సీనియర్ కన్సల్టెంట్
- **అర్హతలు:** సీఏ, సీఎంఏ, డిగ్రీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 11
- **వెబ్‌సైట్:** https://www.esic.gov.in

ఐఆర్‌డీఏఐలో...

ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 49
- **పోస్టులు:** అసిస్టెంట్ మేనేజర్
- **దరఖాస్తు:** అక్చూరియల్, ఫైనాన్స్, లా, ఐటీ, రీసెర్చ్, జనరలిస్ట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 20
- **వెబ్‌సైట్:** https://nuapada.odisha.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం విశ్లేషణ : జనరల్ స్టడీస్ పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్

గ్రామీణ ప్రాంత పేద విద్యార్థినులకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించడానికి ఏటా ఇచ్చే "సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్" ప్రకటన విడుదలైంది.

- సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ (2024-25)

ఎవరు అర్హులు ?

- ప్రభుత్వ పాఠశాల/కాలేజీల్లో పదోతరగతి, ఇంటర్ చదివి ఉండాలి. దీనితోపాటు ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రానికి చెందిన పేద బాలికలే మాత్రమే ఈ స్కాలర్‌షిప్స్‌కు అర్హులు.
- 2023-24 విద్యాసంవత్సరంలో ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. అదేవిధంగా 2024-25లో ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ మొదటి సంవత్సరం కోర్సుల్లో చేరి ఉండాలి. కనీసం మూడేండ్లు లేదా ఆపై వ్యవధితో ఉన్న డిగ్రీ కోర్సుల్లో చేరినవారే ఈ స్కాలర్‌షిప్స్ పొందడానికి అర్హులు

స్టయిఫండ్: ఎంపికైన విద్యార్థినులకు మూడేండ్లు లేదా కోర్సు పూర్తయినంత వరకు ప్రతినెలా రూ. రెండు వేల చొప్పున ఏడాదికి రూ. 24 వేల స్కాలర్‌షిప్ ఇస్తారు. స్కాలర్‌షిప్ మొత్తం బ్యాంక్ ఖాతాలో జమవుతుంది.

నోట్: ఆర్థికంగా వెనుకబడిన బాలికలకు ఈ స్కాలర్‌షిప్స్‌ను ఇస్తారు.
దీన్ని విప్రో కన్సూమర్ కేర్, విప్రో కేర్స్ కలసి ఈ స్కాలర్‌షిప్‌ను అందిస్తున్నాయి.

ముఖ్యతేదీలు
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: సెప్టెంబర్ 20
వెబ్‌సైట్: http://www.santoorscholarships.com

ఎస్‌బీఐ ఆశా స్కాలర్‌షిప్

ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు చేయూతనివ్వడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఇచ్చే ఎస్‌బీఐ ఆశా స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 2024 ప్రకటన విడుదలైంది.

ఎస్‌బీఐఎఫ్ ఆశా స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్-2024

ఎవరు అర్హులు ?

- ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు, డిగ్రీ, పీజీ, ఐఐటీ, ఐఐఎంలో చదవుతున్న భారతీయ విద్యార్థులు ఎవరైనా ఈ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోవచ్చు
- గత విద్యా సంవత్సరంలో కనీసం 75 శాతం మార్కులు సాధించి ఉండాలి.
- కుటుంబ వార్షికాదాయం రూ. మూడు లక్షలు మించరాదు

ఎంత ఇస్తారు ?

- 6- 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ. 15 వేలు
- యూజీ విద్యార్థులకు రూ. 50 వేలు
- పీజీ విద్యార్థులకు రూ. 70 వేలు
- ఐఐటీ విద్యార్థులకు రూ. 2 లక్షలు
- ఐఐఎం విద్యార్థులకు రూ. 7.50 లక్షలు

ఎంపిక విధానం

- అకడమిక్ మెరిట్, ఆర్థిక పరిస్థితి ఆధారంగా వచ్చిన దరఖాస్తులను షార్ట్‌లిస్ట్ చేస్తారు. ఆ తర్వాత డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఉంటుంది.

ముఖ్యతేదీలు
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో **చివరితేదీ:** అక్టోబర్ 1
వెబ్‌సైట్: https://www.sbifashascholarship.org/

తూర్పు నుంచి పడమరకు తిరిగే గ్రహాలు?

1. **కింది వాటిలో చంద్రయాన్ ముఖ్య ఉద్దేశం కానిది/కానివి?**
   ఎ. చంద్రునిపై నీటి జాడను వెతకడం
   బి. చంద్రుని త్రిమితీయ అట్లాస్‌ను తయారు చేయడం
   సి. చంద్రునిపై పదార్థ మూలకాలను తెలుసుకోవడం
   డి. బెరీలియం-4ను వెతకడం
   1) ఎ, బి 2) బి
   3) సి, డి 4) డి
2. **భూమి నీటి అంచుల్లో ఉండే పలుచని నీటి ప్రాంతం చంద్రునిపై పడటం వల్ల ఏర్పడే చంద్రగ్రహణం?**
   1) సంపూర్ణ చంద్రగ్రహణం
   2) పాక్షిక చంద్రగ్రహణం
   3) ప్రచ్ఛాయ/ఉపచ్ఛాయ చంద్రగ్రహణం
   4) వలయాకార చంద్రగ్రహణం
3. **వలయాకార సూర్య గ్రహణం సంపూర్ణ సూర్యగ్రహణంగా మార్పు చెందడాన్ని ఏ సూర్యగ్రహణం అంటారు?**
   1) మిశ్రమ సూర్యగ్రహణం
   2) వలయాకార సూర్యగ్రహణం
   3) పాక్షిక సూర్యగ్రహణం
   4) సంపూర్ణ సూర్యగ్రహణం
4. **కింది వాటిలో సరైనది/సరైనవి?**
   ఎ. ప్రతి అమావాస్య రోజు సూర్యగ్రహణం ఏర్పడుతుంది
   బి. ప్రతి పౌర్ణమి రోజు చంద్రగ్రహణం ఏర్పడదు
   సి. 1980, ఫిబ్రవరి 16న సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడింది
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) ఎ, బి, సి
5. **జీవిత: లక్షలు, కోట్ల నక్షత్రాలు గల పెద్ద గుంపులను గెలాక్సీలు అంటారు**
   కవిత: సప్తర్షి మండలాన్ని ఆకాశంలో ఉత్తరం వైపు గల దీర్ఘ చతురస్రాకార గల భాగంలో గుర్తించవచ్చు
   అసత్య వాక్యాన్ని తెలిపినది ఎవరు?
   1) జీవిత 2) కవిత
   3) ఎ, బి 4) ఏదీకాదు
6. **కింది వాటిలో సరైనది(వి)?**
   ఎ. శర్మిష్ట రాశిలోని ఆరు నక్షత్రాలు 'U' ఆకారాన్ని పోలి ఉంటాయి
   బి. శర్మిష్ట రాశిలోని 'M' ఆకారంలోని నక్షత్రాల్లో మధ్యలో గల నక్షత్రం నుంచి తిన్నగా ఊహించిన రేఖ ధ్రువ నక్షత్రాన్ని చూపుతుంది
   సి. 2008, నవంబర్ 22న మన దేశం చంద్రుని గురించి తెలుసుకోవడానికి చంద్రయాన్-1ను ప్రయోగించింది
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) బి
7. **సత్య: ధ్రువ నక్షత్రం భూభ్రమణ అక్షానికి సూటిగా పై వైపున ఉన్నది. కాబట్టి భూభ్రమణం వల్ల అన్ని నక్షత్రాలు తిరుగుతున్నట్లు కనబడినా ధ్రువ నక్షత్రం మాత్రం నిలకడగా ఉన్నట్లు కనబడుతుంది**
   నిత్య: విశ్వంలోని అనేక కోట్ల గెలాక్సీల్లో ఒకటైన పాలపుంత అనే గెలాక్సీలో సూర్యుడు ఒకానొక నక్షత్రం
   సరైన వాక్యాన్ని తెలిపినది ఎవరు?
   1) సత్య 2) నిత్య
   3) ఎ, బి 4) ఏదీకాదు
8. **సూర్యుని నుంచి దూరాన్ని బట్టి గ్రహాల సరైన వరుస?**
   1) బుధుడు, భూమి, కుజుడు, శుక్రుడు
   2) బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు
   3) బుధుడు, భూమి, శుక్రుడు, కుజుడు
   4) భూమి, బుధుడు, శుక్రుడు, కుజుడు
9. **ఎ. మనకు అతి దగ్గరలో ఉన్న నక్షత్రం-సూర్యుడు**
   బి. ప్రతి గ్రహం సూర్యుని చుట్టూ ఒక ప్రత్యేకమైన మార్గంలో పరిభ్రమిస్తుంది. ఈ మార్గాన్ని కక్ష్య అంటారు
   సి. సూర్యుని నుంచి గ్రహాలకున్న దూరం పెరుగుతున్న కొద్దీ వాటి పరిభ్రమణ కాలం తగ్గుతుంది
   అసత్య వాక్యం?
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) సి
10. **ఏ అంతరిక్ష వస్తువైనా మరో దాని చుట్టూ తిరుగుతూ ఉంటే దాన్ని ఏమంటారు?**
    1) గ్రహం 2) ఉపగ్రహం
    3) ఆస్టరాయిడ్ 4) ఉల్క
11. **బుధుడు ఏ గ్రహానికి సంబంధించి సరైన వాక్యం(లు)?**
    ఎ. సూర్యునికి అతి దగ్గరగా ఉన్న గ్రహం
    బి. శుక్ర గ్రహం కంటే పెద్ద గ్రహం
    1) ఎ 2) బి
    3) ఎ, బి 4) ఏదీకాదు
12. **బుధుడు ఏ గ్రహానికి సంబంధించి సరికానిది(వి)?**
    ఎ. ఈ గ్రహాన్ని సూర్యోదయానికి కొద్ది సమయం ముందు గానీ సూర్యాస్తమయం వెంటనే గానీ, దిజ్మండలంకు దగ్గరలో దీన్ని చూడవచ్చు
    బి. బుధ గ్రహానికి ఒక ఉపగ్రహం ఉంది
    1) ఎ 2) బి
    3) ఎ, బి 4) ఏదీకాదు
13. **శుక్ర గ్రహానికి సంబంధించి సరైన భావన(లు)?**
    ఎ. భూమికి దగ్గరగా ఉన్న గ్రహం
    బి. అన్ని గ్రహాల్లో కెల్లా ప్రకాశవంతమైన గ్రహం
    సి. దీన్ని వేగుచుక్క, సాయంకాలం చుక్క అనే రెండు పేర్లతో పిలుస్తారు
    1) ఎ, బి 2) బి, సి
    3) ఎ, సి 4) ఎ, బి, సి
14. **శుక్ర గ్రహానికి ఉపగ్రహాల సంఖ్య?**
    1) 1 2) 2 3) 0 4) 4

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

15. **కింది వాటిలో తూర్పు నుంచి పడమరకు తిరిగే గ్రహాలు?**
    1) శుక్రుడు, యురేనస్
    2) శుక్రుడు, నెప్ట్యూన్
    3) యురేనస్, శని
    4) కుజుడు, యురేనస్
16. **వీణ: సౌరకుటుంబంలోని గ్రహాలన్నింటిలోకి జీవాన్ని కలిగి ఉన్న గ్రహం-గురుడు**
    వాణి: ఓజోన్ పొరను కలిగి ఉన్న గ్రహం-భూమి
    సరైన వాక్యాన్ని తెలిపినది ఎవరు?
    1) వీణ 2) వాణి
    3) ఎ, బి 4) ఏదీకాదు
17. **జతపరచండి.**

గ్రహం పేరు	పరిభ్రమణ కాలం
ఎ. బుధుడు	1. 687 రోజులు
బి. యురేనస్	2. 84 సంవత్సరాలు
సి. బృహస్పతి	3. 12 సంవత్సరాలు
డి. కుజుడు	4. 88 రోజులు

    1) ఎ-1, బి-3, సి-2, డి-4
    2) ఎ-4, బి-2, సి-3, డి-1
    3) ఎ-3, బి-2, సి-1, డి-4
    4) ఎ-2, బి-1, సి-3, డి-4
18. **సౌర కుటుంబంలో భూ కక్ష్యకు బదులు ఉన్న గ్రహాల్లో మొదటిది?**
    1) అంగారకుడు 2) శుక్రుడు
    3) గురుడు 4) యురేనస్
19. **జతపరచండి.**

గ్రహాలు	ఉపగ్రహాల సంఖ్య
ఎ. కుజుడు	1.13
బి. గురుడు	2.50
సి. యురేనస్	3.27
డి. నెప్ట్యూన్	4.2

    1) ఎ-1, బి-2, సి-3, డి-4
    2) ఎ-2, బి-1, సి-3, డి-4
    3) ఎ-2, బి-4, సి-3, డి-1
    4) ఎ-4, బి-2, సి-3, డి-1
20. **కింది వాటిలో అరుణ గ్రహం అని దేనికి పేరు?**
    1) యురేనస్ 2) కుజుడు
    3) గురుడు 4) శని
21. **ధ్వనుల పిచ్ ఆరోహణ క్రమం?**
    1) పురుషుడు, మహిళ, శిశువు, కీటకం
    2) శిశువు, కీటకం, మహిళ, పురుషుడు
    3) కీటకం, శిశువు, మహిళ, పురుషుడు
    4) మహిళ, పురుషుడు, కీటకం, శిశువు
22. **జతపరచండి.**

ఎ. లాన యంత్ర శబ్దం	1. 90 db
బి. జెట్ ఇంజిన్	2. 120 db
సి. సాధారణ సంభాషణ	3. 60 db
డి. కారు హారన్	4. 110 db

    1) ఎ-2, బి-1, సి-3, డి-4
    2) ఎ-3, బి-2, సి-1, డి-4
    3) ఎ-2, బి-3, సి-4, డి-1
    4) ఎ-1, బి-2, సి-3, డి-4
23. **మానవుని శ్రవ్య అవధి?**
    1) 20 Hz కంటే తక్కువ
    2) 20 Hz - 20 KHz మధ్య
    3) 20,000 Hz కంటే ఎక్కువ
    4) 20 Hz-200 KHz మధ్య
24. **సముద్ర గర్భంలోని గనులను, తల్లి గర్భంలోని శిశువులను గుర్తించడానికి ఉపయోగపడేవి?**
    1) పరశ్రావ్యాలు 2) అతి ధ్వనులు
    3) శ్రవ్య ధ్వనులు 4) ఏదీకాదు
25. **జతపరచండి.**

జంతువులు	ధ్వనులు
ఎ. కుక్క	1,00,000 Hz
బి. గబ్బిలం	1,00,000 Hz కంటే ఎక్కువ
సి. డాల్ఫిన్స్	50,000 Hz

    1) ఎ-3, బి-1, సి-2
    2) ఎ-1, బి-2, సి-3
    3) ఎ-2, బి-1, సి-3
    4) ఎ-2, బి-3, సి-1

సమాధానాలు

1. 4	2. 3	3. 1	4. 2
5. 4	6. 4	7. 3	8. 2
9. 4	10. 2	11. 1	12. 2
13. 4	14. 3	15. 1	16. 2
17. 2	18. 1	19. 4	20. 2
21. 1	22. 4	23. 2	24. 2
25. 1			

స్రవంతి
ఏకేఆర్ స్టడీసర్కిల్, వికారాబాద్